# అప్పుడు

దాచుకున్నా దాగలేని బిడియం తో నను చూస్తున్నపుడు
విరహం తో నిండిన నా హృదయంలో కలువలు వికసిస్తాయి
ఆశల పల్లకితో నువు హంస లా దరికి వస్తున్నపుడు
చీకట్లు కమ్ముకున్న నా జీవితం మీద నీ కాంతి కిరణాలు వెదజల్లుతాయి
పాలరాతి శిల్పం లాంటి నువ్వు, నను చూసి చేతినూపినపుడు
సునామి లాంటి సుగంధాల గుబాళింపు సున్నితంగా నను
కమ్ముకున్నాయి
నీ శ్వాస లో ఆత్మ విశ్వాసం అనురాగమై నను పలకరించినపుడు
బీటలు గా మారిన గుండె లోగిళ్లలోన ఆత్మీయ జల్లులు కురుస్తాయి
మౌనంగా ఉండే నువ్వు మమకారంతో మాట్లానిపుడు
నీ పెదవి నుండి జాలువారే మాటలు మొత్తం సన్నజాజులవుతాయి
తియ్యటి తేనలా తెలుగుదనమై నువు నా మది ను తాకినప్పుడు
కదలిక లేని ప్రతి అడుగున కూడా నవ వసంతాలు చిగురిస్తాయి

మీ మహర్షి (కలం పేరు)
ప్రకాశ మూర్తి గుడిపాల, చిత్తూరు